RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 365 - పేజీలు : 8- వెల :3 గురువారం 20 , జూన్ 2024

## హై లైట్స్

మీడియా అక్రిడేషన్ కార్డుల గడువు

### మూడు నెలలు పొడిగింపు



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆ గడువు ఈ నెల జూన్ 30వ తేదీతో ముగుస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### కరీంనగర్ బస్‌స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్ పాస్



కరీంనగర్ – వాస్తవ తెలంగాణ : కరీంనగర్ బస్‌స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి ఆర్టీసీ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్‌ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడశిశువుకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.కరీంనగర్ బస్ స్టేషన్‌లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్‌లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వారిని ఘనంగా సన్మానించారు.ఈ నెల 16న కూమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్‌లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.సమయస్పూర్తితో వ్యవహారించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

### అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# 21న తెలంగాణ కేబినెట్ భేటీ.



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాతో పాటు పలు అంశాలపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.

# బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి -

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళికను ఆవి ష్కరించి మాట్లాడారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్‌కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదని పేర్కొన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి.బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదని తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందని స్పష్టం చేశారు.

# త్వరలోనే రాహుల్ ప్రధాని అయ్యే అవకాశాలున్నాయి.



మల్లు రవి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :కేంద్ర ప్రభుత్వంపై ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, నితీశ్ మీద ఆధారపడి ఎన్డీయే ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. వాళ్లిద్దరికి కోపం వస్తే ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోతుందని తెలిపారు. గాంధీ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిత్రపక్షాల దయాదాక్షిణ్యాలపై మోదీ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు.తొందరలోనే ఎన్డీయే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయేలోని చిన్న పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నామని మల్లు రవి తెలిపారు. రాహుల్ త్వరలోనే ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఈనెల 24న ఏపీ కేబినెట్ సమావేశం



అమరావతి – వాస్తవ తెలంగాణ : ఏపీలో కొత్తగా కొలువుతీరిన కూటమి ప్రభుత్వం ఈనెల 24న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తో పాటు మంత్రులంతా హాజరుకానున్నారు.ఈ నెల 21, 22 వతేదీల్లో అసెంబ్లీ సమావేశాల ను నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మొదటి రోజు ప్రొటెం స్పీకర్‌గా బుచ్చయ్య చౌదరి ప్రమాణం, అనంతరం అసెంబ్లీకి ఎన్నికైన 175 మంది శాసన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.మరుసటి రోజు స్పీకర్ ఎన్నిక జరుగనుంది. అసెంబ్లీ సమావేశాలనంతరం 24న ఉదయం 10 గంటలకు సచివాలయంలో క్యాబినెట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. సందర్భంగా కేబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 21 సాయంత్రం లోగా ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# తారెత్తిస్తున్న ఎండలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని ఎండలు తారెత్తిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటాయి. ఈ నేపథ్యంలో వేడి గాల్పులకు జనం అల్లాడిపోతున్నారు. వడదెబ్బకు ఏడుగురు మరణించారు. 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. అధిక ఎండల వల్ల ఢిల్లీ వాసులు ఆసుపత్రి పాలవుతున్నారు. మే 27 నుంచి సుమారు 45 మంది రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చేరారు. గత రెండు రోజుల్లోనే 22 మంది అడ్మిట్ కాగా వడదెబ్బ వల్ల ఏడుగురు మరణించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. 12 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. కూలీలుగా పని చేసే వారే ఎక్కువగా వడదెబ్బ బారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారని వెల్లడించారు. వడదెబ్బకు గురైన వారు చాలా ఆలస్యంగా ఆసుపత్రిలో చేరడం కూడా మరణాలు ఎక్కువగా ఉండటానికి కారణమని అన్నారు.

# మంత్రిగా తొలిసంతకం చేసిన పవన్ కల్యాణ్..!



అమరావతి – వాస్తవ తెలంగాణ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలపై సంతకాలు చేశారు. ఉపాధిహామీని ఉద్యానవన పనులను అనుసంధానించే నిధుల మంజూరు దస్త్రం, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణాలకు సంబంధించిన దస్త్రాలపై ఆయన తొలి సంతకం చేశారు. అయితే, ఇటీవల వదిన సురేఖ ఖరీదైన పెన్నును కానుకగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ ఖరీదైన పెన్నుతోనే ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ సంతకాలు చేశారు. ఇటీవల పదవీ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం హైదరాబాద్‌లోని సోదరుడు మెగాస్టార్ చిరంజీవికి ఇంటికి పవన్ కల్యాణ్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వదిన సురేఖ పవన్ కల్యాణ్‌కు పెన్‌ను కానుకగా ఇచ్చారు. జనసేనానికి పెన్నును గిఫ్ట్‌గా ఇచ్చిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా డెప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కల్యాణ్‌కు పలువురు మంత్రులు కలిసి అభినందనలు తెలిపారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా..ఇదిలా ఉండగా.. పవన్ కల్యాణ్‌కు సురేఖ అరుదైన బహుమతిని ఇచ్చింది. వాల్ట్ డిస్నీకి చెందిన మోంట్ బ్లాంక్ పెన్‌ను కానుకగా అందించారు. చాలామంది ఈ పెన్నులో అంత గొప్పగా ఏముందని సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ పెన్ను అక్షరాల రూ.లక్ష పైగానే ఉంటుందని తెలుస్తుంది. మోంట్ బ్లాక్ డిస్నీ ఎడిషన్ పెన్నులు సుమారు రూ.90వేల నుంచి ఏకంగా రూ.రెండున్నర లక్షల వరకు ఉంటాయి. అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ డిస్నీకి చెందింది ఈ మోంట్ బ్లాంక్. ఈ కంపెనీ లగ్జరీ పెన్నులు, రీఫిల్స్, బ్యాగ్స్, లెదర్ వస్తువులు, వాచీలు, సెంట్స్ తదితర వస్తువులను తయారు చేసి విక్రయిస్తుంది. మోంట్ బ్లాంక్ పెన్నును లిమిటెడ్ ఎడిషన్‌తో మాత్రమే రూపొందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని పెన్నులు మాత్రమే అందుబాటులో ఉంటాయి. మోనోరైల్ సిస్టమ్ స్ఫూర్తితో ఈ పెన్నును రూపొందించింది. ప్లాటినమ్ కోట్‌తో ఈ పెన్‌ను రూపొందించడం కారణంగానే ధర ఎక్కువగా ఉంటుందని చెబుతారు. 1901లో ఈ కంపెనీ పెన్నులను తయారు చేయడం మొదలుపెట్టింది.

## శ్రీ మహ నంది అవార్డు గ్రహీతను

# సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఏ ఎస్ రావు నగర్, జూన్ 19( సుదినం): రవీంద్ర భారతీ లో జూన్ 11వ తేదీన శ్రీ మహ నంది అవార్డు ను ఎల్.రమేష్ అందుకున్నారు. బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ రమేష్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. తనకు శ్రీ మహనంది అవార్డుదక్కడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు

# వెంకటేశ్వర కాలనీ లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన రజిత పరమేశ్వర్ రెడ్డి - రూ.75లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం





ఉప్పల్, జూన్ 19( వాస్తవ తెలంగాణ న్యూస్ ): ఉప్పల్ డివిజన్ లోని వెంకటేశ్వర కాలనీ లో ఉప్పల్ పోచమ్మ దేవాలయనికి వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. వెంకటేశ్వర కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి రూ. 75 లక్షల నిధులను మంజూరు చేయించారు. వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలో ని వరదను సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎస్ టి పి వైపు పంపేందుకు కాలనీ లోని వరద సమస్య పరిష్కరించేందుకు పనులు చేపటనున్నట్లు నట్లుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు కే సతీష్ గౌడ్ ,బజార్ జగన్నాథ్ గౌడ్ ,ఎన్ శ్రీనివాస్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,ఆల్వాల్ భాస్కర్ ,జగన్ ,విజయేందర్ రాజ్ ,పాండు ,కుమార స్వామి ,సోమయ్య ,విజయ భాస్కర్ ,స్వామి ,రామకృష్ణ ,రాజకుమార్ ,సంపత్ ,శ్రీనివాస్ ,చందు ,రుద్ర మురళి ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు - ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పండ్ల పంపిణీ





మేడ్చల్ , జూన్ 19( సుదినం):గత 10ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుక్కున్నకాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షంరాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం హెచ్. బి.కాలనీ లోని విజ్ఞాన్ గ్రామర్ స్కూల్ లో కరస్పాండెంట్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసివిద్యార్థులకు,ఉపాధ్యాయులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ల ఆదేశాల మేరకు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు చింతల నిర్మల రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం.. అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిది..లెక్క కట్టలేమని అన్నారు. జోడో యాత్ర 2.0మొదలు పెట్టి ఉత్తర భారతదేశం నుంచి మద్య భారతదేశం వరకు సున్నా నుంచియూపి,రాజస్థాన్,హర్యానా,పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన రాహుల్ గాంధీకి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు సేవ చేయాలని ఆమె కోరారు.

# డాక్టర్లు లేక గర్భిణీలు కు తప్పని అవస్థలు.



సంగారెడ్డి – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత నాలుగు రోజులుగా గైనకాలజిస్ట్ వైద్యులు విధులకు రాకపోవడంతో గర్భిణులు అనేక అవస్థలకు గురవుతున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన రోగులు, బాలింతలు గర్భిణీలు ప్రతిరోజు నారాయణఖేడ్ ఆసుపత్రికి వస్తుంటారు. నాలుగు రోజుల నుంచి డాక్టర్లు కనబడకపోవడంతో వారు హాస్పిటల్ కి మిత్ర పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రుల బలోపేతానికి కృషి చేస్తుంటే నారాయణఖేడ్లో మాత్రం వైద్యులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా ప్రభుత్వానికి తలవంపులు తీసుకొస్తున్నారని ప్రజలు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ మరియు అలాగే నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ యొక్క ప్రభుత్వ ఆసుపత్రి బలోపేతానికి కృషి చేయాలని ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు తెలిపారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన చెల్లోజు ఎల్లా చారి





హబ్సిగూడ, జూన్ 19 ( వాస్తవ తెలంగాణ ):కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి బుధవారం తెలంగాణకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లా చారి కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లా చారి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు రావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో బండి సంజయ్ కుమార్ తన శైలిని కొనసాగిస్తారని పేర్కొన్నారు. తెలంగాణకు అత్యధిక నిధులను తీసుకువచ్చి తెలంగాణ అభివృద్ధికి పాటుపడతారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు బొమ్మగొని రఘుపతి గౌడ్, బానోత్ రమేష్ నాయక్, ఆలే నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





మల్లాపూర్, జూన్ 19( వాస్తవ తెలంగాణ ):కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వీట్లు పంచి పెట్టారు . ఈ సందర్భంగా మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ గౌడ్ మాట్లాడుతూ.రాహుల్ లో నిబద్ధత, నిజాయతీ, ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది. బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూముందుటారని పేర్కొన్నారు. ఈ మిషన్ ఇలాగే కొనసాగాలని,భిన్నత్వం, సామరస్యం, కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం, ఇవన్నీ రాహుల్ గాంధీ పనుల్లో కనిపిస్తాయని స్పష్టం చేశారు. సడలని పట్టుదలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన,సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలొ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కోయలకొండ రాజేష్, మల్లాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ మైథిల్ రింకు, వైస్ ప్రెసిడెంట్ వినేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ ఎం జయంత్ గౌడ్,జాయింట్ సెక్రటరీ నీలం మధు, మల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ కప్పర సాయి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ డీసీసీ ఓబీసీ చైర్మన్ ఉమేష్ గౌడ్ , మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్ సి సెల్ అడ్వైసర్ సుదర్శన్ , సీనియర్ నాయకులు డి రాజు గౌడ్, ఎం బాలరాజ్ గౌడ్, బెల్లం శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి, వి శ్రీనివాస్, కె బాలరాజ్ గౌడ్, ఫాసిద్దీన్, ఎస్ వి కిట్టు,జమీల బేగం,సురేష్ గౌడ్, జోష్ విక్టర్, మొసలి శ్రీనివాస్ రెడ్డి, రూపేందర్ రెడ్డి, నర్సింహా గౌడ్, ఫెరోజ్ ఖాన్,మనోహర్, ఎం. శ్రీనివాస్ యాదవ్, బి రాహుల్,జాఫర్, ఎం శివ ,మరియు కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకులు ఇంతిహాజ్ బేగం, శైలజ, సోనీ, లావణ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## జీవీపీల వద్ద చెత్త వేస్తే

# భారీ జరిమానాలు విధిస్తాం

## - ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు





చిలుకానగర్, జూన్ 19( వాస్తవ తెలంగాణ ):పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ బి ఆంజనేయులు ప్రజలకు సూచించారు.చిల్కానగర్ డివిజన్ ఎస్ .బి హెచ్. కాలనీ పార్క్ వద్ద గల గార్బేజ్ వనరబుల్ పాయింట్, జీ. వీ.పీ ఎలిమినేషన్ లో భాగంగా ఎవరైనా చెత్త వేస్తే గుర్తుంచుట, మానిటర్ చేయుటకై నూతన టెక్నాలజీతో సీసీ కెమెరా విత్ మైక్ సిస్టం ను ఏర్పాటు చేశారు. బుధవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు సీసీ కెమెరాలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం అధికారి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ చందన, సానిటరీ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ జీ.వీ.పీ పరిసర ప్రాంతంలో ఉన్న ఇంటి యజమానులు, షాపు యజమానులు, ఇక్కడ చెత్త పడవేయకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెత్తను మీ కాలనీకి వచ్చే ఆటో వారికి మాత్రమే ఇవ్వాలని వారి సేవలకై నెలవారీ డబ్బులు చెల్లించాలని పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైనా చెత్త వేసినట్టు గుర్తిస్తే 1000 రూపాయల నుండి 5000 రూపాయల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సిసి కెమెరాలు ఏర్పాటుకు ముందుకొచ్చిన సందీప్ భూషణ్, ఎం.డీ గఫార్ ,రమేష్, శేఖర్ విజయ్ రామారావు, మన్నన్, శ్రావణ్ ,రిజ్వాన్, విష్ణు, హసన్, కృష్ణ తదితరులను డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు గారు అభినందించారు.

# డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎండి సుదర్శన్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



రామంతపూర్, జూన్ 19( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ డివిజన్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి ని రామంతపూర్ కార్పొరేటర్ క బండారు శ్రీ వాణి వెంకట్రావు కలిసి వినతి పత్రం అందజేశారు. రామంతపూర్ లోని బాలకృష్ణ నగర్, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ,కామాక్షిపురం,రాంశంకర్ నగర్, లో కొత్త సివరేజ్ పనులను అత్యవసరంగా ప్రారంభించాలని కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు. జలమండలి ఎండి స్పందిస్తూ అధికారులను వెంటనే ప్రాంతాలలో పరిశీలించేందుకు పంపి అవసరం ఉన్న చోట ఒక ప్రణాళిక బద్ధంగా పని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ ఫేస్ 1,2,3 అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు కుమ్మరి స్వామి, రాజేశ్వర్ రావు, నరసింహ రెడ్డి, పడిగం నగేష్, వెంకట సాయినగర్ అధ్యక్షుడు అల్లాడి నిరంజన్ గౌడ్, వేణుగోపాల్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానాలు

## : ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు





ఉప్పల్, జూన్ 19 ( వాస్తవ తెలంగాణ ): జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఇంటి నిర్మాణ వ్యర్థాలు బాధ్యత రహితంగా ఎక్కడపడితే అక్కడ ఇంటి యజమానులు పడవేస్తున్నందున జి. హెచ్. ఎం. సి ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. ఆంజనేయులు ఇంటి యజమానులకు, ఇంటి వ్యర్థాలు పడవేసే లారీ డ్రైవర్స్ అసోసియేషన్ డ్రైవర్లకు , టిప్పర్ అసోసియేషన్ డ్రైవర్లకు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి దేవేందర్ నగర్ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఫ్లెక్సీ బోర్డులను దేవేందర్ నగర్ రోడ్డు నుండి రామంతపూర్ అలీ కేఫ్ నాలా రోడ్డు ప్రక్కల డెమోలిషన్ అండ్ కన్స్ట్రక్షన్ వేస్ట్ వేయుటకు అవకాశం ఉన్న స్థలాలలో ఏర్పాటు చేశామన్నారు . ఆయా ప్రాంతాలలో జి. హెచ్. ఎం. సి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి 24 గంటలు నిఘా ఏర్పాటు చేశారు. సిబ్బంది దృష్టిలోకి వచ్చిన ఎవరైనా వాహనదారు నిబంధనలకు విరుద్ధంగా పడవేసిన ఎడల వారిని మొదటిసారి పట్టుకొని వారికి 25 వేల రూపాయలు, రెండవసారి రూ. 50 వేలు మూడవసారి లక్ష రూపాయలు జరిమానా విధించడంతోపాటు, క్రిమినల్ కేసు ఫైల్ చేస్తామని హెచ్చరించారు. ఇంటి యజమానులు కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్వేస్ట్ మెటీరియల్ దేవేందర్ నగర్ రోడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కన్స్ట్రక్షన్ అండ్ డెమోలేషన్ సెకండరీ కలెక్షన్ పాయింట్ (ఎస్ సి టి పి) యందు రాంకీ సంస్థ అండర్ జి. హెచ్. ఎం. సి తో ఏర్పాటు చేసి ఒక మెట్రిక్ టన్ కు నిర్ణయించిన రేటు 175 రూపాయలు ప్రకారం ఒక మినీటిప్పర్ కు 350 రూపాయల చొప్పున రుసుము చెల్లించి అధికారికంగా ఇక్కడ డెమోలిషన్ అండ్ కన్స్ట్రక్షన్ వేస్ట్ వేయవచ్చునని తెలిపారు. అయితే రుసుము 200 తగ్గించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరగా సంబంధిత విగా విభాగాల అధికారులతో కలిసి చర్చిస్తానన్నారు. మీ ఇంటి వ్యర్థాలను నేరుగా మీ ఇంటి వద్దకే వచ్చి మీ యొక్క కన్స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వేస్ట్ కలెక్ట్ చేయుటకు ఆన్లైన్ సౌకర్యం ఉందని, ఇందుకు ఒక టన్నుకు 407 రూపాయల 40 పైసల చొప్పున చెల్లించవలసి ఉంటుందని వివరించారు. ఇంటి యజమానులు 18001201159, వాట్సాప్ నంబర్ 9100927073 నెంబర్లలో సంప్రదించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నిబంధనలను అందరూ పాటించి జి. హెచ్. ఎం. సిఉప్పల్ సర్కిల్ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ. నాగేందర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ, డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చందన, డీజే వాటర్ వర్క్స్ బి రజినీకాంత్ రెడ్డి, యు బి డి మేనేజర్ నరసింహారావు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ వి చిరంజీవి సబ్ ఇన్స్పెక్టర్ గారు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, ఏ ఈ ఈ పృథ్వీ, శానిటరీ సూపర్వైజర్ లు సుదర్శన్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# : ప్రభుత్వాలు మారిన ప్రజలకు చేసే అభివృద్ధి పనులో ఆటంకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి జూన్ 19 ( వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం జి. హెచ్. యం. సి. అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం నిర్వహించారు.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా అందరి సహకారంతో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను మరియు ట్రాఫిక్ సమస్యలను నిర్మూలించామన్నారు, ప్రభుత్వం మారిన ఆరు నెలల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోగా గత సంవత్సరంలో 65 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీ మంచినీటి పైప్లైన్ లకు శంకుస్థాపనలు చేసి టెండర్లు జరిగిన అలాంటి పనులను పక్కన పెడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రజలకు చేసే అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని, కూకట్ పల్లి నియోజకవర్గం లోని చెరువుల నందు గుర్రపు డెక్కలు తొలగించాలని, దోమల మందు పిచికారీ చేయాలి అని తెలిపారు. అభివృద్ధి కొరకు ఎక్కడికి వెళ్లడానికైనా వెనకాడనని ముఖ్యమంత్రిని మరియు మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి పెండింగ్ లో ఉన్నకూకట్ పల్లి నియోజకవర్గ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలుపడానికి వెనుకాడనని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు జి. హెచ్. యం. సి., వాటర్ వర్క్స్ వివిధ భాగాల అధికారులు పాల్గున్నారు.

# మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువకు ప్రతిపాదన

## - పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ అధికారుల ప్రస్తావన



కూసుమంచి – వాస్తవ తెలంగాణ : మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువను నిర్మించడం ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు ప్రస్తావించారు. దీనికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసి ఈ విషయాన్ని తన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో చర్చించి అమలు చేద్దామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారని ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాలేరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అయిన సందర్భంగా పై విషయం చర్చకు వచ్చింది.

# దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ శ్రీనివాస్



కూసుమంచి – వాస్తవ తెలంగాణ : తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి కార్యాలయ ఇన్చార్జి తుంబూ రి దయాకర్ రెడ్డి గారి అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి ఖమ్మం చేరుకున్న దయాకర్ రెడ్డి గారిని ఈరోజు ఖమ్మం లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలియజేసిన కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురామ్ పెరిక సింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం కందునూరి లక్ష్మీనారాయణ వెంకట్ రెడ్డి ఈర్ల వీరబాబు తదితరు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం – వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి... సంజీవరెడ్డి భవనంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సుస్థిర ప్రభుత్వం, సమర్ధ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

## - సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్కాంగ్రెస్ పార్టీకి పెరిగిన ప్రజల ఆదరణ



సూర్యాపేట టౌన్, జూన్ 19(వాస్తవ తెలంగాణ న్యూస్) :సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రియతమ నాయకుడు , లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుక్కున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అటు బీజేపీకి ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న రాహుల్ గాంధీ. విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిది లెక్క కట్టలేము అని కొనియాడారు. జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం యూపి, రాజస్థాన్,హర్యానా,పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన రాహుల్ గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మాల మహానాడు సమావేశం



ఖమ్మం – వాస్తవ తెలంగాణ : ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా స్థాయి విస్తృత సమావేశం 19/6/2024న బుధవారంనాడు ఉదయం 10 గంటలకు ఖమ్మంనగరం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనమందు 120 మందితో ఘనంగా జరిగింది కావున ఈ కార్యక్రమానికి కారేపల్లి వి ఎం బంజర కొనిజర్ల ముదిగొండ నేలకొండపల్లి కూసుమంచి తిరుమలాయపాలెం చింతకాని రఘునాధపాలెం ఖమ్మం అర్బన్ ఖమ్మం రూరల్ సత్తుపల్లి తల్లాడ వైరా మండలాల నుండి ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఈవిస్తృత సమావేశానికి మాల మహానాడు సీనియర్ నాయకుడు గుంతెటి వీరభద్రం హైకోర్టు న్యాయవాది పళ్ళ రాజశేఖర్ గారు లింగాల రవికుమార్ అధ్యక్ష వర్గంగా కార్యక్రమానికి నిర్వహకు లు గా ఉండి నడిపించినారు. సభా కార్యక్రమానికి ముందు హాజరైనటువంటి ప్రతి సభ్యునితో కమిటీ నిర్మాణము భవిష్యత్ కార్యాచరణ వారి యొక్క సహాయ సహకారాలు హంశాలపై వారి యొక్క సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది దాదాపు ఈ సభ 11 గంటలకు మొదలై రెండు గంటలకు ముగించింది సభ అనంతరం అధ్యక్ష కార్యదర్శులతో పాటు 12 మంది ఉపాధ్యక్షులు 12 మంది సహాయ కార్యదర్శి ఐదుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఐదుగురు ప్రచార కార్యదర్శిలుగా ఐదుగురు స్టీరింగ్ కమిటీ సభ్యులు ముగ్గురు గౌరవ సలహాదారులు 20 మంది కార్యవర్గ సభ్యులు మొత్తం 65 మంది తోటి మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి కనకరాజు కోశాధికారిగాఎజ్జు ఏలీయా లతోపాటు జిల్లా ముఖ్య నాయకులు కామా ప్రభాకర్ జమ్మి వీరబాబు దాసరి శ్రీనివాస్ ఎర్ర గంగాధర్ తప్పెట్ల భాస్కర్ పాలపాటి మిన్నుతురక నాగేశ్వరరావు లతోపాటు అనేకమంది పాల్గొన్నారు.

# జూన్ 23న జరిగే మహాసభలను జయప్రదం చేయండి




ఖమ్మం – వాస్తవ తెలంగాణ : 2024 జూన్ 23న ఆదివారం ఉదయం 10 గంటలకు వైరా విక్రమ్ భవన్ (అమరుడు కిరణ్ నగర్ )లో నిర్వహిస్తున్నామని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు వైరా ఏరియా కార్యదర్శి ఎలదండి బాబు పిలుపునిచ్చారు. బు ధ వారం వైరాలో ఐరన్ అండ్ సిమెంట్ కార్మికుల తోటి కరపత్రాలఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలదండి బాబు హాజరై మాట్లాడుతూ, మహాసభకు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు అధ్యక్షత వహిస్తారని, ప్రారంభో పన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య చేస్తారని, వక్తలుగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏ వెంకన్న, జిల్లా కార్యదర్శి జి రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎస్ కెలాల్ మియా, సి ఎల్ సి నాయకులు డి శిరీష తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలో మోటారు ఐరన్ సిమెంట్, మూటలు,రైస్ మిల్లు హమాలీలు, గ్రామపంచాయతీ, బేవరేజెస్, షాపింగ్ ఎంప్లాయిస్,మధ్యాహ్న భోజనం, ఆశ, అంగన్వాడి, అంబేద్కర్ గురుకుల, కస్తూర్బా స్కూల్స్,హోటల్ వర్కర్స్,మెకానిక్కు హాస్పిటల్ వర్కర్స్, హాలో బ్రిక్స్,మార్బుల్, భవన నిర్మాణం,గ్రానైట్, విద్యుత్తు, ట్రాక్టర్లు,కోల్డ్ స్టోరేజస్ తదితర రంగాలలో పనిచేస్తున్న సంఘటత అసంఘటిత వేలాదిమంది కార్మికులకు సరిపడా వేతనాలు లేవని ఆయన అన్నారు. వారికి ఈఎస్ఐ, పిఎఫ్, లేబర్ ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తింప చేయటం లేదని ఆయన అన్నారు . జిల్లాలో ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ విధానాల్ని ఎత్తివేసి, శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడం వలన శ్రమదోపిడికి గురవుతున్నారని, వీరికి ఎలాంటి కార్మిక చట్టాలు వర్తించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను నాలుగు కోడలుగా విభజించి మిగతా చట్టాలను రద్దు చేశారని, బహుళ జాతి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలను తీసుకొస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బుట్ట దాఖలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు వీరస్వామి, రంగ, పెద్ద బాబు, కుటుంబరావు, నరసింహారావు, రాములు,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు .ఎలదండి బాబు కార్యదర్శిఐఎఫ్టియు వైరా ఏరియా కమిటీ

# మూడేళ్ల లోపే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాము

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కూసుమంచి – సుదినం: కూసుమంచి : పాలేరు నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అతి కొద్దిరోజుల్లోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామని తెలిపారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజి లను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురు కల్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.

# భారీ మెజార్టీ తో గెలుపు కు సహకరించి వారికి కృతజ్ఞతలు తెలిపిన ఈటెల రాజేందర్



కూకట్ పల్లి జూన్ 19 (వాస్తవ తెలంగాణ ) మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజారిటీ తో విజయం సాధించిన ఈటెల రాజేందర్ తన గెలుపు తర్వాత బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గం లో పర్యటించారు. వ్యాపారవేత్తలను, పారిశ్రామికవేత్తలను మరియు పార్టీ కార్యకర్తలను కలిశారు . కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు సి.ఎచ్ హనుమంత్ రావు వారినివాసంలో కలిసిరు ప్రముఖ వ్యాపారవేత్త జనార్ధన్ రావు ఇంట్లో నిర్వహించిన అల్పాహార విందులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి ఈటెల రాజేందర్ పాల్గొన్నార. కాలనీ వాసులకు తన విజయానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ఈటెల రాజేందర్ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశరావు, ఆర్షణపల్లి సూర్యారావు ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ – మల్కాజిగిరి: మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో జన్మదిన కేకులు కట్ చేశారు రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు

# దాతల సహకారం అభినందనీయం








శంకర్పల్లి – వాస్తవ తెలంగాణ న్యూస్ : రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని జనవాడలో బుధవారం రోజు ప్రాథమిక పాఠశాలలో బ్రిలియస్ టెక్నాలజీ కంపెనీ వాళ్ళు 150 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, షూస్, సాక్స్ మరియు స్టేషనరీ ఐటమ్స్, దాదాపుగా రెండు లక్షల రూపాయల విలువైన సామాగ్రిని విద్యార్థులకు ఇవ్వడం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రిలియస్ కంపెనీ సీఈవో రామ్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని మీరు కూడా సమాజానికే సేవ చేయాలని చెప్పారు. విద్యార్థులు ప్రతినిత్యం వార్తాపత్రికలు, లైబ్రరీ బుక్స్ చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మీరు బాగా చదువుకుంటే ప్రతి సంవత్సరం ఇదేవిధంగా సహకారం అందిస్తామని అన్నారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్నటువంటి నిరుపేద విద్యార్థులకు బ్రిలియస్ కంపెనీ వారు నోటు పుస్తకాలు, బ్యాగులు అందించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బద్దం దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య ఎప్పటికీ తరిగిపోని ధనం, విద్యార్థులందరూ గుణాత్మకమైన విద్యను అభ్యసించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, దాతలు అందించిన స్కూల్ బ్యాగులు, షూస్, నోటు పుస్తకాలు, స్టేషనరీ ఐటమ్స్ , సాక్స్ ను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రిలియస్ టెక్నాలజీ కంపెనీ సీఈవో రామ్ నరేష్ కి, వారి సతీమణి మంజుషా కి, ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వస్తు సామాగ్రిని సమకూర్చిన హెచ్ ఆర్ మేనేజర్ క్రిష్ణ, ఆపరేషన్ హెడ్ వంశీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తలారి నాగేందర్, ఏఎపిసి చైర్మన్ తలారి నరసమ్మ, పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్, బ్రిలియస్ కంపెనీ స్టాఫ్ లావణ్య, జోత్స్నా, అజయ్, వీరేష్, శరత్ ,భువనేష్ ,అశోక్, ఎరిక్, కలిందర్ ,కృష్ణ ,పాఠశాల సిబ్బంది భారతి, జగదీశ్వర్, వరప్రసాద్, ప్రవళిక సాయి లీల పాల్గొన్నారు

# వ్యాపార కేంద్రాలా విద్యా సంస్థలా అర్ధంకానీ అయోమయంలో తల్లిదండ్రులు -టీజీవీపీ



ఆర్మూర్ జూన్ 19, వాస్తవ తెలంగాణ ప్రతినిధి : బుధవారం రోజున తెలంగాణ విద్యార్థి పరిషద్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ రామ్ ఆధ్వర్యం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ నగరంలోని 2024–2025 సంవత్సరానికి గాను ప్రారంభం అయినా పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులకి శాపంగా మారాయి అధికంగా పెరిగిన ఫీజులు దానికి తోడు (యూనిఫామ్ ,బెల్ట్, టై ,సాక్స్ %ా%)అని అధిక ధరలు పెట్టి, ఇక్కడే కొనుగోలు చేయాలి అని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అదే విధంగా నోట్ బుక్స్ కూడా అధిక ధరలకి అమ్ముతున్నారు కొన్ని పాఠశాలలు బుక్ స్టోర్ వారితో కమిషన్ మాట్లాడుకొని విద్యార్థుల తల్లిదండ్రులకి అక్కడే కొనుగులు చేయాలి అని డిమాండ్ చేస్తున్నారు మరి కొన్ని పాఠశాలలు ,పాఠశాలకి కొద్ది దూరంలో షాటర్ తీసుకొని అమ్మడం జరుగుతుంది వెంటనే అన్ని పాఠశాలని సందర్శించి ఎవరు అయితే ఈ విద్యాశాఖ నిబంధనలకు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు వారి పై కేసులు నమోదు చేసి పాఠశాలని సీజ్ చేయాలి వెంటనే స్కూల్స్ అన్ని సందర్శించి వ్యాపారం చేస్తున్నటు వంటి స్కూల్ సీజ్ చేయాలి అమ్ముతున్నటు మా దృష్టి కి వస్తే ఆ పాఠశాల సీజ్ అయ్యే వరకు ఉద్యమం చేస్తాం పుస్తకాలను సీజ్ చేసి పెద విద్యార్థులకు పంచుతాం అని ఆయన ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యానికి హెచ్చరించారు ఈ కార్యక్రమం లో వినయ్ మహేష్ సుజిత్ రాజు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ ఎంపీ ని కలిసిన బిజెపి మహిళా నేతలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు అరుణ బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీగా విజయం సాధించినందున ఆమె పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శాలువా కప్పి సన్మానించారు, అనంతరం బిజెపి మహిళా మోర్చా కార్యాచరణ విశ్లేషణపై కొద్దిసేపు చర్చించారు. గెలుపుకు కారణమైన మహిళలందరినీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు శంకర్‌పల్లిలో జాతీయ నులిపురుగుల దినోత్సవం - కమిషనర్ శ్రీనివాస్




శంకర్పల్లి – వాస్తవ తెలంగాణ న్యూస్ : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి చిన్న శంకర్పల్లి ప్రభుత్వ పాఠశాల, మసీదు ఏరియాలో గల బాలికల పాఠశాల, ఫతేపూర్, బంగ్లగడ్డ ప్రభుత్వ పాఠశాలలు, వివేకానంద స్కూల్, కాలేజ్ లలో జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమం ఉంటుందని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని 1 నుంచి 19 సంవత్సరాల బాల బాలికలకు ఆల్ బెండజోల్ మాత్రలు వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

# ఎమ్మెల్యేకి పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత



కూకట్ పల్లి జూన్ 19 ( వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మునిసిపల్ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీ లో గల పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ మొగులమ్మ బస్తీ లో గత కొన్ని రోజులుగా మంచి నీటి సమస్య ఎదురైనది అని, తక్కువ ప్రెజర్ తో మంచి నీరు వదులుతున్నారు అని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గాంధీ సంబంధిత అధికారుల తో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య ను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ,మంచి నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని ,మళ్ళీ పునరావృతం కాకుండా చూడలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయంగా పనిచేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాన్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం..





తూప్రాన్ – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం సందర్భంగా తూప్రాన్ లోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేశారు శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత పయనించాలని ఆర్ఎస్ఎస్ నాయకులు స్వర్గం వెంకట్ నారాయణ పేర్కొన్నారు బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ బజరంగ్దళ్ యువసేన అధ్యక్షులు చిన్న లింగ్ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అభి, సాయి గౌడ్, పోతరాజు నాగరాజు, ఆడెపు మధుసూదన్, పోతరాజు శరత్,నర్సింహారెడ్డి,సంపత్ గౌడ్ , గట్టు అమర్, నవీన్, ఐటి సెల్ వినయ్, సిద్ధిరాములు,రాకేష్, మల్లేష్ ,రామ్ ,మనోజ్ గౌడ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్డీఏ కూటమి గెలుపులో బిజెపి కార్యకర్తల కృషి అభినందనీయం

-పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

-బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు



గూడూరు, సుదినం: గూడూరు నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు అర్బన్ మండలంలో ఎన్డీఏ కూటమి గెలుపులో బిజెపి కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం గూడు రెండో పట్టణం నరసింగరావుపేటలోని బిజెపి అర్బన్ మండల పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి తిరుపతి లోక సభ బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు గెలుపుకు అందరం కష్టపడి పని చేశామని తెలిపారు. పట్టణంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తి కన్న తిరుపతి బిజెపి అభ్యర్థి వరప్రసాద్ రావు 99 ఓట్ల అతి స్వల్ప తేడా తో వెనకబడ్డమన్నారు. ఏదేమైనా బిజెపి బలోపేతానికి సమర్థవంతంగా కృషి చేయాలన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు మున్సిపాలిటీలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకునే లా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపియువ నాయకులు కే దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు.. జీవి నాయుడు, బల్లి ప్రభాకర్ రావు, డాక్టర్ మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు... గుంజి శ్రీనివాసరావు, వీరి బోయిన వెంకటేష్ యాదవ్, ఓ బి సి అధ్యక్షులు.. కటికాల సురేష్, ప్రధాన కార్యదర్శులు.. నాగం హరికృష్ణ, శివ, పట్టణ కార్యదర్శులు... నీలి ధనుంజయ, గుంజి ప్రేమ సుందర్, చిట్టి, పట్టణ బిజెపి నాయకులు.. తూపిల్ రమేష్, అట్ల దిలీప్, మహిళా నాయకులు గుంజి భవాని, తూపిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఆల్ఫాజోలం డ్రక్స్ స్వాధీనం చేసిన యాంటీ నార్కోటిక్స్ పోలీసులు

నిషేధిత ఆల్ఫాజోలం డ్రక్స్ తయారీ కేంద్రంపై తెలంగాణ యాంటీ నార్కో టిక్స్ సంగారెడ్డి పోలీసులు సంయుక్తంగా దాడులుసుమారు కోటి రూపాయల విలువగల 2.6 కిలోల ఆల్ఫాజూలం 30 కేజీల ఆల్ఫాజోలం ముడి పదార్థాలు సీజ్ వివరాలువెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్






గుమ్మడిదల,సుదినం:న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న కోళ్ల ఫారం సర్వే నెంబర్ 174/28 లీజుకు తీసుకొని అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిందితులు గోసుకొండ అంజిరెడ్డి ,ప్రభాకర్ గౌడ్, సాయి, కుమార్ గౌడ్ క్యాసారం రాకేష్ , అనే నలుగురు వ్యక్తులు కలిసి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలన్న దురాశతో గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 174/28లో నిషేధిత అల్ప్రాజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేసుకొనిసుమారు కోటి రూపాయల విలువ గల ఆల్ఫాజోలం 30 కేజీల ముడి పదార్థాలను తెలంగాణ యాంటీ నార్కిటిక్ బ్యూరో మరియు సంగారెడ్డి జిల్లా పోలీసు సంయుక్తంగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు చెన్నూరి రూపేష్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. 40 లక్షల విలువ చేసే 2.6 కేజీల ఆల్ఫాజోలం ముప్పై కేజీల ముడిపర్థలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఆల్ఫాజూలం కల్లు కలుపుతారని ఇది చాలా స్లో పాయిజన్ గా పనిచేస్తుందని మీరు తయారు చేసిన ఆల్ఫాజోలం కల్లు దుకాణంలో అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఈ డ్రగ్స్ కు బానిసలై విద్యార్థులు అమాయక ప్రజలు మత్తులో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని వారిని నమ్మిన కుటుంబాలను రోడ్డున పడుతున్నాయని ప్రజలకు విద్యార్థులకు తెలంగాణ ఆంటీ నార్కొటిక్ బ్యూరో పోలీసుల తరఫున ఇలాంటి అసంఘిక కార్యకలాపాలు జరుపుకున్న వారిపై సమాచారం ఇవ్వాలని ఎస్పి తెలిపారు కేసులో అంజిరెడ్డి సాయికుమార్ గౌడ్ ను అరెస్ట్ చేశామని. ప్రభాకర్ గౌడ్ పరారిలో లో ఉండగా క్యాసరం రాజేష్ ఇప్పటికే అరెస్టయి జైల్లో ఉన్నాడని ఎస్పీ పేర్కొన్నారు తెలంగాణ ఆంటీ నార్కొట్ బ్యూరో డీఎస్పీ శ్రీధర్ ఇన్స్పెక్టర్ సంతోష్ పటాన్చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి జిన్నారం సీఐ సుధీర్ కుమార్ ఎసై లు మహేశ్వర్ రెడ్డి విజయ్ రావ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలసదను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని బాలసాధనను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం పరిశీలించారు. చిన్నపిల్లలకు అందిస్తున్న సేవలపై ఎక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు తల్లిలాగా కేవలం అందించాలని ఆయనకు సూచించారు. అక్కడే ఉన్న అనాథ పిల్లలతో మాట్లాడి ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనాథ పిల్లలకు మంచి బుద్ధులు మంచి విద్యాబోధన అందించాలని ఉద్దేశంతో సంగారెడ్డిలో బాలసాధాను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం





శంకర్‌పల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పూజలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. చైర్మన్ మాట్లాడుతూ స్వామివారి దయతో పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని చైర్మన్ కోరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం విఠలేశ్వర ఆలయం నుండి అయ్యప్ప స్వామి టెంపుల్ వరకి స్వామివారి ఊరేగింపు చేశారు ఊరేగింపు కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే పాల్గొన్నారు. కార్యక్రమంలో శంకర్పల్లి అయ్యప్ప సేవాసమితి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పనులు వెంటనే నిలిపివేయాలి



శంకర్పల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్‌బీ మహాలింగాపురం గ్రామానికి చెందిన చెత్త డంపింగ్ యార్డ్ ను బయన్న గూడ గ్రామ పరిధిలో నిర్మించడం పట్ల పనులు నిలిపివేయాలని గ్రామస్తులు శంకరపల్లిమండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలింగాపురం గ్రామానికి చెందిన చెత్త డంపింగ్ యార్డ్ ను బయనగూడ గ్రామ పరిధిలో చెత్త వేయడం పట్ల మూడు సంవత్సరాల క్రితం నిలిపి వేశామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా అదే స్థలంలోమళ్ళీ తిరిగి డంపింగ్ యార్డ్ నిర్మాణానికి పూనుకోవడం పట్ల అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ పక్కనే బయన్న గూడ గ్రామస్తుల ఆరాధ్య దైవమైన బయన్న దేవాలయం ఉన్నందున డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# బయన్న గూడ గ్రామం పక్కన ఉన్న డంపింగ్ వేరేచోట మార్చండి



శంకర్ పల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్ : శంకర్ పల్లి మండలం మహాలింగాపురం అనుబంధ గ్రామైన బయన్నగూడ గ్రామం పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని పిఎసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి బయన్నగూడ గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అతి సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, చెత్త చెదరని తగలబెట్టడంతో పొగతో గ్రామం మొత్తం నిండిపోయి తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గండు రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# డా. కొల్లూరి చిన్నా కు మరో అరుదైన గౌరవం పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డ్స్ కు ఎంపిక

సుదినం:(పెడన) పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం దక్కింది. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులకు నిర్వాహకులు డా కొల్లూరిని ఎంపిక చేశారు. ఈ అవార్డులను గురువారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులను డా. కొల్లూరి చిన్నా అందుకోనున్నారు. ఒకే వేదికపై రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులు డా. కొల్లూరి చిన్నా అందుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం, పెడన మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి, శ్రీ వాసవి క్లబ్, వాసవి సేవాదళ్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డా కొల్లూరి చిన్నా ను అభినందించారు.



# వై ఎస్ జగన్ తోనే నా ప్రయాణం - రౌతుల



సుదినం:(పెడన)ఇటీవల జనసేన పార్టీలో చేరుతాననే వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు ఏంపీ బాలసౌరి గారిని మర్యాదపూర్వకంగానే కలిశాననిపార్టీ మారే ఆలోచన లేదన్నారు ఏంపీ బాలసౌరి కి వై ఎస్ కి పీ శ్రేణుల మద్దతు కూడా ఉండడంతోనే అంత భారీ మెజారిటీ ఆయనకు వచ్చిందన్నారుగతంలో లో ఉన్న పరిచయాలకారణంగానే బందరు పార్లమెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని కోరుతూ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసాను అన్నారుపేదలకు మేలుచెసిన జగన్ గారితోనే తను ఉంటానని అదర్ వైస్ రాజకీయాల్లోనే ఉండను అని ఆయన అన్నారుపెడన గ్రంధాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గాఇకపై కొనసాగానని ఆ బాధ్యతల నుండి తప్పుకున్నానని ఆయన చెప్పారు

# సంగారెడ్డి నీట్ అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలి.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కేంద్రమైన కేవలం కిషన్ భవన్లో సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ బుధవారం మాట్లాడుతూ నీట్ అవుతావ్ తలపై న్యాయ విచారణ జరిపించాలని తెలిపారు. పేపర్ లీకేజీ కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. లక్షల మంది విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు, విద్యార్థులతో జీవితాలతో ఆడుకో రాదని ఉన్నతమైన కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను గందరగోళంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అప్పుడు నీటి పరీక్షను మళ్ళీ యధావిధిగా కొనసాగించాలని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి జూన్ 19 వాస్తవ తెలంగాణ : కూకట్పల్లి నియోజకవర్గం కేపీ హెచ్ బి ప్రభుత్వ పాఠశాలలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు విద్యార్థులతో కలిసి కూకట్ పల్లి ఇన్చార్జ్ బండి రమేష్ కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఘనంగా నిర్వహించారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. రమ్య గ్రౌండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించా. బండి రమేష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో పాద యాత్ర చేసి దేశంలో బిజెపిని తలదన్నే పార్టీగా ఇండియా కూటమి బలం చేకూర్చింది. తలుచుకుంటే గతంలోనే ప్రధాని అయ్యేవారు కానీ ప్రజలు ఆశీర్వాదంతో ప్రధాని పీఠం ఎప్పటికైనా రాహుల్ గాంధీ కూర్చుంటారని .ఆశిస్తూ రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బచ్చు రాజు , డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , అరవింద్ రెడ్డి , మైకల్ ,ఫణి కుమార్, బాబ్జి కుమార్ ,నల్లికాంత్ చౌదరి ,శివ చౌదరి, నాగమల్లేశ్వరరావు, రాజు ముదిరాజ్, నితీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, సోను మహిళా నాయకురాలు బండి సుధా, సంధ్యారాణి, జోజమ్మ, పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రమైన కందిలోని సరస్వతి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలను చేసి ప్రత్యేక పూజలు చేశారు ఆలయంలో చండీ హోమం అర్చకులు వేదమంత్రాలతో జపించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దివాకర్ సభ్యులు కరుణాకర్ మాట్లాడుతూ. సరస్వతి దేవి ఆలయం 14 సంవత్సరాల నుంచి నిర్మితమైన మహా ఆలయంగా పేర్కొనబడిందని తెలిపారు. అమ్మవారి చేతుల మీదుగా చిన్న విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటు ఆలయానికి వచ్చినటువంటి భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృశ్నాకర్, ఆడిటర్ రాజశేఖర్ సుధాకర్, డాక్టర్ అరుణ్ కుమార్ మేనేజర్ అనిత ఆలయ అర్చకులు హరిప్రసాద్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సంగారెడ్డి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న ప్రజల తరఫున పోరాటం చేసే దమ్మున్న నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు. కాబోయే ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని మనమంతా ఒకటే నా యొక్క ఆశయం రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మాది ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు. జూడో పాదయాత్ర చేసి దేశంలో బిజెపిని తలదన్నే పార్టీగా ఇండియా కూటమి బలం చేకూర్చుందని తలచుకుంటే గతంలో ప్రధాని అయ్యేవారు అని ప్రజల ఆశీర్వాదంతో ప్రధాని పీఠం ఎప్పటికైనా రాహుల్ గాంధీ కూర్చుంటారని ఆశిస్తూ రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చేగుంట మండలం వడియారం లో బడిబాట కార్యక్రమంలో

# విద్యార్థులకు నోటుబుక్స్ యూనిఫామ్ ల పంపిణీ



చేగుంట, వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా చేగుంట మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ వడియారం గ్రామంలో బుధవారం రోజు పాఠశాలలో బడిబాట ముగింపు కార్యక్రమంలో బాగంగా కొత్తగా పాఠశాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు. నోటుబుక్స్ మరియు యూనిఫామ్ లు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలావతి ఉపాధ్యాయులు సునీత హెలెన్, శ్రీనివాస్, ధనుంజయ, కరుణ, సంతోషి ,సునీత, బక్కప్ప, రాజు, మనిరామ్, జగదీశ్వర్, శ్రీనివాస్, పద్మ, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు



ఖమ్మం వాస్తవ తెలంగాణ : దయాకర్ రెడ్డికి అభినందనలు తెలిపిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి మేనల్లుడు పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్యాంప్ ఆఫీస్ లో కలిశారు దిగ్విజయంగా విదేశీ పర్యటన ముగించుకుని వచ్చినందుకు ఆత్మీయ ఆలింగనం చేసుకుని, శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛ మందించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీనివాస్, కామేపల్లి మండల ఎన్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అమరం శిరీష అమరం రూప కేతన బోయిన వెంకటేష్, కన్నెబోయిన సీతారామయ్య మందారపు శ్రీనివాసరావు నున్న గోవిందరావు భవనాసి గణేష్ మల్లెల నాగేశ్వరరావు దేగల ఉపేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హజ్రత్ సయ్యద్ షా ఫక్రుద్దీన్ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిది : మునిపల్లి మండలంలోని మల్లికార్జున్?పల్లి గ్రామంలోని హజ్రత్ సయ్యద్? షా ఫక్రుద్దీన్ ఖాద్రి అల్లా హుస్సేని కిబ్ల ఆర్?హెచ్? 284వ ఉర్సులను బక్రీద్ పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామంలో గంధం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే ఈ ఉర్సులను దర్గా షరీఫ్? ఖాజా షా మహ్మద్? సయ్యద్? లతీఫ్? ఉ ద్దీన్? ఖాద్రి ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాత్రి డప్పు చప్పుళ్ల మధ్య ఆటపాటలతో గ్రామ పురవీధుల గుండా ముస్లిం సోదరులు గంధాన్ని ఊరే గింపుగా తీసుకెళ్లారు. ఈ గంధం ఊరేగింపు బుధవారం నాడు తెల్లవారు జాము వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సజ్జద్ నసీన్, సయ్యద్ లతిఫ్? ఉద్దీన్? ? ఖాద్రి, ఆల్ హుస్సేని బంధ నవాజీ తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ జయంతి వేడుకలు ..!!

వాస్తవ తెలంగాణ /చిలిపిచేడ్ : చిలిపిచేడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పడేపు పండరి, ఎంపీపీ వినోద దుర్గరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి మరియు మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు .

# వ్యర్థ పదార్థాలు రోడ్ల మీద పడేయకుండా కవర్లను పంపిణీ చేసిన ఎంపిటిసి ప్రతినిది సావుద్ షాహేద్



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిది. : జహీరాబాద్. ముస్లింల పవిత్ర బక్రీద్ పర్వదినంలో భాగంగా ఖుర్బానీ ఇచ్చిన అనంతరం దానిలోని వ్యర్థలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఒక పాలిథిన్ లో వేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని కోహిర్ గ్రామ ఎంపిటిసి.4 ప్రతినిది సవుద్ శహెద్ తన సొంత ఖర్చులతో కోహిర్ మేజర్ గ్రామ పంచాయతీలో ముస్లింలు ఖుర్బానీ ఇచ్చే వారిని పాలిథిన్ కవర్లను పంచారు. ఈ సందర్భంగా కోహిర్ ఎంపిటిసి.4 ప్రతినిది సవుద్ శహెద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ఖుర్బానీ ఇచ్చే వారికి వ్యర్థలు పంచాయతీ సిబ్బందికి అప్పగించేందుకు ఇబ్బందులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో పెద్ద పాలిథిన్ లను ఇవ్వాలని నిర్ణయించి పంచడం జరిగిందని, గ్రామస్తులు కూడా పంచాయతీ సిబ్బందికి సహకరించి వ్యర్థలను అప్పగించడం జరిగిందని అన్నారు. గత కొద్ది సం రాలుగా పంచాయతీ పాలక వర్గం తరఫున పాలిథిన్ లను పంచె వారని, గత నాలుగు నెలల క్రితం సర్పంచుల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే.

# మల్కాజ్గిరి లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి: రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కేక్ కటింగ్ చేయడం జరిగింది హనుమంతరావు మాట్లాడుతూ10ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుక్కున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాందీ అటు బీజేపీకి ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న రాహుల్ గాంధీ.విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిది లెక్క కట్టలేము అని కొనియాడారు.జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన రాహుల్ గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉమేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ పిట్టల శ్రీనివాస్రాణి,మైముదా బేగం, గఫూర్,వెంకు,మెహన్ రెడ్డి,కన్నా,ఇస్తారి, కన్న తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో కాంగ్రెస్ యువ నాయకుడు రాజు మృతి





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిది జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని మొగుడంపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు పోతే పంగారీ రాజు (44) బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతిచెందాడు.

పార్టీలకు అతీతంగా అందరితో కలివిడిగా ఉండే రాజు మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాంగ్రెస్,టీఆర్ఎస్,బీజేపీ నాయకులు కన్నీరు మున్నీరయ్యారు.మాజీ టీఎస్ ఏం ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇస్మాయిల్పేదల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి: మిద్దెల జితేందర్



ఎల్బీనగర్: జూన్: 19: సుది నం: న్యూస్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో సయ్యద్ ఇస్మాయిల్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలకు మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, వారి కుట్రలను తిప్పికొట్టడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలకు వివరించి వారిని చైతన్యవంతులను చేసేందుకు సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు. సేవాదళ్ ను బలోపేతం చేస్తా : సయ్యద్ ఇస్మాయిల్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నూతనంగా నియమితులైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని, సేవాదళ్ ను బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. తనను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కు, సీఎం రేవంత్ రెడ్డి, ఇతరులకు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర కరువు బృందానికి పంట నష్టపోయాం ఆదుకోండి అంటూ ఆలూరు రైతులు మొర.







కర్నూలు జిల్లాఆలూరు జూన్ 19 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలోని 4 వ రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ అరుణ దేవి అధ్యక్షతన 2023-24 సంవత్సరంలో రబీ సీజన్లో పంట నష్టపోయిన రైతులను పరిశీలించడానికి కేంద్రం నుండి కరువు బృందం అధికారులు చిన్మయి గొట్ మోరే, ఆశీస్ పాండే, అరవింద కుమార్ సోని బుధవారం రోజు రబీ పంట నష్టాన్ని పరిశీలించడానికి వచ్చారు కేంద్ర ఐఏఎస్ అధికారుల బృందం. ఆలూరు కు వచ్చిన కేంద్ర కరువు బృందం రైతుల సమక్షంలో రైతుల కష్టాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారిణి వరలక్ష్మి మాట్లాడుతూ 587700 హెక్టార్లలో 22 రకాల పంటలను వేసుకున్న రైతులు వర్షాలు సకాలంలో రాక నష్టపోయారని తెలియజేశారు. నష్టపోయిన రైతులు 58900 మంది అని కేంద్ర బృందానికి ఆమె తెలియజేశారు. స్పందించిన కేంద్ర బృందం నష్టపోయిన రైతులను గురించి నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేసి రైతులను ఆదుకునే విధంగా మా వంతు కృషి చేస్తామని ఆలూరు కు వచ్చిన కేంద్ర బృందం అధికారులు తెలియజేశారు. అనంతరంపెండింగ్ ప్రాజెక్టులు వేదవతి, నగర డోనా రిజర్వాయర్లను గురించి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ వాళ్లకు తెలియజేస్తూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇక్కడ త్రాగునీరు మరియు సాగునీరు లేదు ఈ సమస్యను ఆలూరు తాలూకలో శాశ్వత పరిష్కారం చేయాలని కేంద్ర బృందం అధికారులకుకు తెలియజేసిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్అలాగేహో బెంగుళూర్ కిషోర్ హో మాట్లాడుతూ 2023- 24 ఏడాది రబీ సీజన్లో రైతులు వేసిన పంటలకు సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ఆలూరుని కరువు నియోజకవర్గం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏ డి ఏ సునీత, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్, ఎంపీపీ రంగమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి నారాయణరెడ్డి,తాసిల్దార్ చంద్రశేఖర్, ఏ ఎస్ ఓ ఈశ్వర్, డిజిటల్ అసిస్టెంట్ రాజన్న, ఎస్సై ఓబులేసు, పోలీసులు నరసింహ నాయక్, హనుమంతప్ప, మరియు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులుపాల్గొన్నారు.

# నాగారం 22 కాలనీల వరద ముంపు పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా కృషి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో తీవ్రమైన వరద ముంపు ప్రభావనికి గురైనా 22కాలనీ లను కాంగ్రెస్ పార్టీ మరియు కౌన్సిలర్ల సహకారం తో సమస్య పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి 22 కాలనీ లా జేఏసీ సమావేశంలో అన్నారు. కాలనీ లలో కి వర్షపు నీరు కాకుండా మురుగు నీరు, జవహర్ నాగర్ డంపింగ్ నుండీ కూడా మురుగు నీరు రావడం తో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టీ ఈ సమస్యా పరిష్కారం దిశగా పనీ చేస్తామని అధ్యక్షులు,కౌన్సిలర్లు, నాయకులు, అభిప్రాయం తెలిపారు.ఈ సమావేశం లో పార్టీలకు అతీతంగా నాగారం మున్సిపాలిటీ లో ప్రతి పార్టీ,అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు, కాలనీ జేఏసీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలానగర్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్ ఐపిఎస్




కూకట్ పల్లి జూన్ 19( వాస్తవ తెలంగాణ )సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ జోన్ డీసీపీగా సురేష్ కుమార్ ఐపీఎస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం బాలనగర్ జోన్ పరిధిలో గల అడ్డిషనల్ డిసిపి లు ఎసిపిలు ,సీఐలు, ఎస్ఐ లు ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి శాంతి భద్రతల పర్యవేక్షణ గురించి తగు సూచనలు చేశారు.

# గోదావరిఖనిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగుస్వామి హాజరై స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదరబోయిన రవికుమార్ మాట్లాడుతూ.భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటా అని ధైర్యాన్ని ఇచ్చిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని.రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని భారత దేశ ప్రధాని గా చూడాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,మాదరబోయిన రవికుమార్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, ఎండీ ముస్తఫా, గట్ల రమేష్, నాజిముద్దిన్, బొమ్మక రాజేష్, సన్నీ భాయ్,ధూళికట్ట సతీష్ , పేర్క జ్యోతి, లక్ష్మారెడ్డి, బిళ్ళ కొమురయ్య, కర్రావుల డేవిడ్, సిరిపురం మహేష్ మీసాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘణపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన మెడిసిటీ హాస్పిటల్ బృందం



తూప్రాన్ - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండల పరిధిలో ని ఘణపూర్ గ్రామ%శీ%లో బుధవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు మెడిసిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఘనపూర్ గ్రామ ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో తూప్రాన్ ఎంపీపీ స్వప్న వెంకటేష్ యాదవ్ , గ్రామపంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 128మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 34 మందిని రిపర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది.ఈ వైద్య శిభిర కార్యక్రమంలో వైద్యులు ,వరుణ్, అలేఖ్య, జాహ్నవి, గగన మార్కెటింగ్ ఇంచార్జి సంజయ్ , నాగార్జున,సత్యనారాయణ, నందిని,లు పాల్గొనడం జరిగింది.

## ట.. మా ట ప్లేవ్.. సామాన్యుడికి కూరగాయల ధరలు సామాన్యులకు మోయలేని భారంగా మారిపోయాయి టమాట ధరలు ఇటు ప్రజలతోపాటు అటు రీటైల్ మార్కెట్‌ను వణికిస్తోంది.కిలో టమాట రూ.వంద



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)దేశ వ్యాప్తంగా కూరగాయల ధరలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు టమాట ధరలు నానాటికీ దూసుకుపోతు న్నాయి. రోజురోజుకూ అంతకంతకు పెరుగుతున్న ధరలతో సామాన్యుడు బెంబేలెత్తిపోతున్నాడు.వారం కిందటి వరకు కిలో టమాట ధర రూ.30 నుంచి రూ.50 వరకు ఉంటే ఇప్పుడు ఏకంగా రెట్టింపై రూ.100కుచేరింది.ఆకాశాన్నంటుతున్న ధరలతో ఏం కొనలేని పరిస్థితి నెలకొంది. దీంతో కూరగాయల ధరలు సామాన్యులకు మోయలేని భారంగా మారిపోయాయి. ప్రతి కూర లోనూ తప్పని సరిగా ఉపయోగించే టమాట ఇప్పుడు భారంగా మారుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న టమాట ధరలు ఇటు ప్రజలతోపాటు అటు రీటైల్ మార్కెట్‌ను వణికిస్తోంది.గత కొద్ది రోజులుగా కూర గాయల ధరలు పెరుగుతూ నే వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ మార్కెట్ల లో కిలో టమాట రూ.100 పలుకుతోంది. కూరగాయలు కొనలేక ఆకుకూరలతో సరిపెట్టు కుందామంటే వాటి ధరలు కూడా మండిపోతున్నాయి. వారం క్రితం పాలకూర, తోటకూర, గోంగూరలాంటి ఆకుకూరలు గతంలో రూ.10కి 5 కట్టల చొప్పున ఇవ్వగా ఇప్పుడు రూ.20కి 3 లేదా 4, 5 చొప్పున అమ్ముతున్నారు. మరోవైపు మిర్చి ధర కూడా కిలో రూ.100 దాటింది. ఉల్లి కూడా ఘాటెక్కింది. ఈసారి సకాలంలో వానలు కురవకపోవడంతో కూర గాయల ధరలు పెరుగు తూనే ఉన్నాయి. గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు అప్పటికే పొలాల్లో ఉన్న టమాట పంట దెబ్బ తింది. దీంతో చాలా వరకు గ్రామల నుంచి పంట మార్కెట్లకు రావడం ఆగిపోయింది. స్థానికంగా టమాటలు దొరక్కపోవడంతో టమాట ధరలు పెరిగాయి. పరిస్థితులు ఇలాగే ఉంటే రాబోయే వారం, పది రోజుల్లో టమాట ధరలు రూ.200 వరకు చేరే అవకాశం ఉంది.టమాటనే కిలో రూ.100 ఉంటే మిగిలిన కూరగా యలు ఎలా కొనాలని సామాన్యులు వాపోతు న్నారు..

## మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ..!





మేడ్చల్ – వాస్తవ తెలంగాణ న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు,పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గోమారం రమణా రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె వద్ద రాహుల్ గాంధీ పటం ఎదురుగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్, కొడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,రాయ్యపల్లి మల్లేష్ గౌడ్, బత్తుల మధుకర్ యాదవ్,మేడ్చల్ జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూఐ అధ్యక్షులు మామిండ్ల రాహుల్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకాల నాగభూషణం,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రాజ శేఖర్ రెడ్డి,కనకాల శివ కుమార్,బర్ల సంతోష్ ముదిరాజ్,పిట్ల లక్ష్మణ్ ముదిరాజ్,సుదర్శన్ రెడ్డి, ఉదండపురం సత్యనారాయణ,నడికొప్పు రంజిత్ ముదిరాజ్,రామన్నగారి సంతోష్ గౌడ్,వరదా రెడ్డి, రంజిత్,వరున్,ఆంజనేయులు, ఎన్ స్ యూ ఐ నాయకులు లవంగు రాకేష్ వంజరి,గుండ శ్రీధర్ కురుమ,మధు,రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న: మల్కాపూర్ కాంగ్రెస్ నాయకులు





తూప్రాన్ – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్న కృష్ణ , గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున గాంధీభవన్ లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గాంధీభవన్ లో ఘనంగా నిర్వహించారు , కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు, గాంధీభవన్ కి తూప్రాన్ మండల మల్కాపూర్ గ్రామ%శీ% నుండి గ్రామ అధ్యక్షుడు చిన్న కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ మన్నె తిరుపతి యాదవ్ , ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరాగాంధీ ఎంతగానో ప్రజలకు సేవలు అందించిందని గుర్తు చేశారు అదే బాటలో సోనియాగాంధీ దేశ సమగ్ర రక్షణ కోసం ప్రజల సేవయే లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు నడిపిస్తున్న నాయకురాలనీ అన్నారు, తల్లి బాటలోనే కుమారుడైన రాహుల్ గాంధీ చేసే ప్రజల రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడిపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నడుచుకుని దేశ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ అధ్యక్షుడు జిన్న కృష్ణ , సోషల్ మీడియా కన్వీనర్ మన్నే తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు తిరుపతి, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## నేడు గాంధీభవన్ లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి: ఆకారపు అరుణ్ కుమార్ పటేల్



ఉప్పల్, జూన్ 18 (వాస్తవ తెలంగాణ ):యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం ఈనెల 19 తేదీ బుధవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఉదయం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ తెలిపారు. రక్త దాన కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తప్పకుండా గాంధీ భవన్ కు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

# కొల్చారంలో ప్రోటోకాల్ ఫైట్









### -బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మాటల యుద్ధం
### -పరస్పరం తోపులాట
### – ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ మంజుల నేలపై కూర్చుని నిరసన

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కొండా సురేఖ పర్యటనలో రసాభాస చోటుచేసుకుంది. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట ముగింపు కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డిలు హాజరయ్యారు. స్టేజిపై స్థానిక ఎంపీటీసీ అరుణకు కుర్చీ వేయకుండా ఎటువంటి హోదా లేని కాంగ్రెస్ నాయకులకు కూర్చి వేయడంతో సునీత రెడ్డి ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా నినాదాలు చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఇటు బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ నాయకులకు మాటల యుద్ధంతో పాటు తోపులాట జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ నాయకులను పక్కకు తోసేసారు. ఇది ఇలా ఉండగా మంత్రి హడావుడిగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి అక్కడ నుండి వెళ్లిపోయారు.తదనంతరం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ భవన%శీ% ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా ఆవుల రాజిరెడ్డి గుమ్మడికాయ కొట్టగా, మంత్రి చేతుల మీదుగా జరిగే కార్యక్రమం ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుని చేతుల మీదుగా జరగడం ఏంటని ఎమ్మెల్యే మంత్రితో వాదించారు. రాజిరెడ్డి చేతుల్లోంచి కత్తెర తీసుకొని మంత్రికి ఇచ్చి రిబ్బన్ కట్ చేయించారు. ఎంపీపీ చాంబర్ రిబ్బన్ కటింగ్లో సైతం మంత్రి కొండా సురేఖ ముందుకు వెళ్లగా ఆమెతో పాటు వెళుతున్న సునీత లక్ష్మారెడ్డి, స్థానిక ఎంపీపీ, జడ్పీటీసీలను వెనుకకు తోస్తూ కాంగ్రెస్ నాయకులు ముందుకు వెళ్లిపోవడంతో అసహనం వ్యక్తం చేసిన ఎంపీపీ మంజుల, జడ్పిటిసి మేఘమాల అక్కడే నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి ఆంజనేయులు, సోమన్న గారి రవీందర్ రెడ్డి వారిని సముదాయించి ముందుకు తీసుకువెళ్లారు.



Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850